విజయవాడ వార్త

# భూ సమస్యల సత్వర పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్‌లు

**విజయవాడ, ఫిబ్రవరి3 (ప్రభాతవార్త ) :** భూ యాజమాన్య వ్యవస్థను మరింత పారదర్శకంగా, రైతుల శ్రేయస్సు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని, ఆధునిక సాంకేతికత సహాయంతో భూ యాజమాన్య హక్కు పత్రం, పట్టాదారు పుస్తకాలను రాజముద్రతో అందిస్తోందని ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్ర ముఖ్య భూ పరిపాలన అధికారి (సీసీఎల్ఏ) జి.జయలక్ష్మి అన్నారు. జి.కొండూరు మండలం, గుర్రాజుపాలెంలో మంగళవారం జరిగిన రెవెన్యూ అధికారాలను బదిలీ చేసినట్లు తెలిపారు. ఎవరూ ఎక్కడికీ వెళ్లనవసరం లేకుండా మొబైల్ ఫోన్‌ను ఉపయోగించి భూమి వివరాలు తెలుసుకునేందుకు వీలు ఏర్పడిందన్నారు. రెవెన్యూ సేవలతో పాటు సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు వీలుగా జిల్లాస్థాయిలో ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్‌లు ఏర్పాటు చేసినట్లు సీసీఎల్ఏ జయలక్ష్మి తెలిపారు.

**గ్రామాలను వివాద రహితంగా మార్చేందుకు: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



గ్రామసభలో సీసీఎల్ఏ జి.జయలక్ష్మి, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఏపీ రీసర్వే ప్రాజెక్టు కింద రీసర్వే పూర్తయిన గ్రామాల్లో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా భూ యజమానులకు పట్టాదారు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ జయలక్ష్మి మాట్లాడుతూ భూ రికార్డుల డిజిటలైజేషన్, సాంకేతిక ఆధునికీకరణ డేటా ద్వారా భూ సంబంధిత వివాదాలకు చెక్‌పెట్టడంతో పాటు రైతులకు సత్వర సేవలు అందుతాయన్నారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా క్యూఆర్ కోడ్‌తో కూడిన సరికొత్త పట్టాదారు పుస్తకాలను అందజేస్తున్నట్లు వెల్లడించారు. రెవెన్యూ శాఖ ద్వారా అత్యంత వేగంగా సేవలందేలా ఏర్పాట్లు చేశామని.. తహసీల్దార్లు, ఆర్‌డీవోలకు కూడా కొన్ని శాటిలైట్ టెక్నాలజీ, జియో కోడ్స్ అనుసంధానంతో రాజముద్రతో సరికొత్త పట్టాదారు పాసుపుస్తకాలను భూ యజమానులకు అందజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. భూ సంబంధ మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు, గ్రామాలను భూ వివాద రహితంగా మార్చేందుకు ఈ పాసుపుస్తకాలు దోహదం చేస్తాయని, హద్దులను మార్చేయడం వంటి మోసాలకు తావుండదన్నారు. ప్రకృతి విపత్తులు వచ్చినా అత్యంత ఖచ్చితత్వంతో భూముల హద్దులు భద్రంగా ఉంటాయని వివరించారు. భూ సమాచారం డేటా సెంటర్‌లో భద్రంగా ఉంటుందని, ఈ డేటాతో రైతులు సత్వర సేవలు పొందేందుకు వీలుంటుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు హాజరయ్యారు.

## రాజముద్రతో రైతుకు పాసుపుస్తకాల పంపిణీ


కంకిపాడు ఫిబ్రవరి3,ప్రభాతవార్త : రాజముద్ర చిహ్నంతో రైతుకు పట్టాదారు పాసుపుస్తకం ఇవ్వడం రైతుహక్కుకు చట్టభద్రత కల్పించడం అని పెనమలూరు నియోజకవర్గ శాశనసభ్యులు బోడేప్రసాద్ అన్నారు. కంకిపాడు మండలం ఈడుపుగల్లు గ్రామంలో తహశీల్దారు అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన రైతుకు పంపిణీ రైతులకు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుకు భరోసాను, భద్రతను కల్పించడం పాలకుల కనీస బాధ్యతని అది మరచిన గత ప్రభుత్వం బుక్‌లపై,రాళ్ళపై తమ ఫోటోలను ముద్రించి రైతుభధ్రతకు భంగం కలిగించిందని గుర్తుచేసారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజాహక్కులు కాపాడుతూ



కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బోడేప్రసాద్ పాల్గొని ప్రభుత్వం రాజముద్ర చిహ్నంతో ఉన్న పట్టాదారు పాసుపుస్తకాలను సంక్షేమాన్ని అభివృద్ధిని అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమిన ాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వగుర్తింపుతో మరిన్ని సేవాకార్యక్రమాలకు శ్రీకారం

**పెనమలూరు ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** ఆహారరంగంలో తనదైన ముద్రవేసిన క్యాటరర్స్ అసోసియేషన్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అనుబంధ సంస్థకు రాజధాని అమరావతి వేదికగా కార్యకలాపాలు సాగించేందుకు అనువైన స్థలాన్ని సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సహకారంతో రాష్ట్రంలో అనేక నూతన పరిశ్రమలు వచ్చాయని క్యాటరర్స్ అసోసియేషన్ అభ్యర్థనను ప్రభుత్వం పరిశీలించాలని విజ్ఞప్తి చేసారు. ఈ



కేటాయించాలని తమ సంస్థకు గుర్తింపు ఇవ్వాలని ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ క్యాటరర్స్ ఎన్‌టిఆర్ మరియు కృష్ణాజిల్లా వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ నూతన అధ్యక్షుడు పల్లపోతు దిలీప్ కోరారు. మంగళవారం కానూరు అన్నే కళ్యాణమండపంలో కృష్ణా,ఎన్‌టిఆర్ క్యాటరర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్,కృష్ణా జిల్లాల వెల్ఫేర్ అసోసియేషన్‌లో ఎన్నికకాబడ్డ నూతనకమిటీ అధ్యక్షులు పల్లపోతు దిలీప్,ట్రెజరర్ ప్రసాద్,ఉపాధ్యక్షులు మామిడి శ్రీనివాసరావు, పులికొండ సునీల్‌కుమార్, గుండ అయ్యప్ప, నాగకన్య, సతీష్, ప్రశాంత్,కార్యవర్గ సభ్యులు సి.హెచ్ నాగేశ్వర్ ప్రమాణస్వీకారం చేసారు.

## స్విగ్గీ నివేదిక విడుదల

**అమరావతి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** స్విగ్గీ ద్వారా గుంటూరు ప్రజలు ఆర్డర్ చేశారో తెలుసుకోవడానికి, నగరంలో అభివృద్ధి చెందుతున్న ఆహారపు అలవాట్లు, గడిచిన సంవత్సర రుచికరమైన జ్ఞాపకాలు గుర్తించి తమ నివేదిక వివరించినట్లు స్విగ్గీ ఫుడ్ మార్కెట్ ప్లేస్ ఛీఫ్ బిజినెస్ ఆఫీసర్ సిద్ధార్థ భాకూ తెలిపారు. చికెన్ బిర్యాని నగరంలో అత్యంతగా ఆర్డర్ చేయబడిందని, వెజ్ దోసె, ఇడ్లీలు 2వ, 3వ వంటకాలుగా నిలిచాయని, అర్ధరాత్రి ఎక్కువ తినే అలవాటు పెరిగడంతో ఆర్డర్లు ఏటా 89.5 శాతం పెరుగుతున్నాయి.

## కోటక్ సర్వీసెస్ ఫండ్‌ను ప్రారంభించిన కోటక్ మ్యూచువల్ ఫండ్

**విజయవాడ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** కోటక్ మహీంద్రా ఆస్తి నిర్వహణ కంపెనీ లిమిటెడ్ (కోటక్ మ్యూచువల్ ఫండ్") సర్వీస్ రంగాన్ని ప్రధాన థీమ్‌గా తీసుకున్న ఓపెన్‌ఎండెడ్ ఈక్విటీ పథకం కోటక్ సర్వీసెస్ ఫండ్ ప్రారంభాన్ని ప్రకటించింది. ఈ న్యూ ఫండ్ ఆఫర్ 4 ఫిబ్రవరి 2026న ప్రారంభమై, 18 ఫిబ్రవరి 2026న ముగుస్తుంది. ఈ పథకం ద్వారా పెట్టుబడిదారులు భారత ఆర్థిక వ్యవస్థలో ప్రధాన వృద్ధి శక్తిగా నిలిచిన సేవల రంగంలో పెట్టుబడి పెట్టే అవకాశం పొందుతారు.

## వైద్యాధికారులకు సన్మానం

**గంపలగూడెం ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని గంపలగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ శృతి, భార్గవి లను ఉపాధ్యాయులు మంగళవారం ఘనంగా సన్మానించారు. యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జి. కోటేశ్వరరావు, కోట శ్రీనివాసరావు, కోట రాధాకృష్ణ, వేల్పుల పాండు, సీనియర్ ఉపాధ్యాయుడు కురిచేటి శ్రీనివాసరావు తదితరులు వైద్య అధికారులను దృశ్యాలువా, పుష్పగుచ్చాలతో సత్కరించారు. పేద మధ్యతరగతి వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.



## చిన్నారుల చేతిలో మొబైల్ కాదు పుస్తకం ఉండాలి

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్

**విజయవాడ తూర్పు, ఫిబ్రవరి3 (ప్రభాతవార్త ) :** చిన్నారుల చేతిలో మొబైల్ కాదు, పుస్తకం ఉండాలని, విజ్ఞానానికి విత్తనం గ్రంథ పఠనమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. వారానికి ఒక రోజు విద్యాసంస్థలన్నింటిలోనూ ఒక ప్రత్యేక సెషన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు



పుస్తక పఠనాన్ని అలవాటు చేసేలా ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. హైదరాబాద్ నుండి అమరావతికి పుస్తకంతో బస్సు యాత్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం విజయవాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బస్సు యాత్ర చేరుకుంది. మరో గ్రంథాలయ ఉద్యమంగా నిర్వహిస్తున్న ఆ బస్సు యాత్రకు కలెక్టర్ లక్ష్మీశ స్వాగతం పలికారు. బస్సు యాత్ర చేస్తున్న పుస్తక ప్రేమికుల్ని, రచయితల్ని, ఉద్యమకారుల్ని ఆత్మీయంగా పలకరించారు. ఉద్యమ సారథి మంచికంటిని అడిగి బస్సు యాత్ర విశేషాలను తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పెరిగిపోయిన మొబైల్ కల్చర్ ను తగ్గించాలంటే పుస్తక పఠనం ఒక్కటే మార్గమన్నారు. పిల్లల తల్లిదండ్రులు కూడా పిల్లల్లో పుస్తకాలు చదివే అలవాటు బాగా పెంచాలన్నారు. వాళ్ళను గ్రంథాలయాలకు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా ఉద్యమిస్తున్న గ్రంథాలయ ఉద్యమ నాయకులందర్నీ అభినందించారు. ఈ ఉద్యమ స్ఫూర్తితో ఎన్టీఆర్ జిల్లాలోనూ విద్యాలయాల్లో వారానికి ఒక్కరోజు పాఠ్యాంశేతర పుస్తకాలను చదివే విధంగా ఒక భాగం ఏర్పాటు చేసేలా ఉపాధ్యాయుల్ని ప్రోత్సహిస్తామన్నారు. అవకాశమున్న పార్కుల్లో మినీ మొబైల్ గ్రంథాలయాల ఏర్పాటు గురించి పరిశీలించి నిర్ణయం తీసుకుంటానన్నారు. ఈ సందర్భంగా ఖిజయహో పుస్తకంఖి పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి నవ మల్లెతీగ సంపాదకుడు కలిమిశ్రీ, సీనియర్ జర్నలిస్టు యేమినేని వెంకటరమణ సారథ్యం వహించారు. కార్యక్రమంలో మంచికంటి, బండారు విజయ, కాసుల రవికుమార్, సీఏ ప్రసాద్, కాంతి నల్లూరి, పైడిమర్రి విజయ, కందుకూరు రాము, కస్తూరి ప్రభాకర్, కాసుల శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణ కోసం యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహిస్తుండాలి : కమిషనర్

**విజయవాడ కార్పొరేషన్,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** ప్రజలకు దోమల వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తకుండా యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహిస్తుండాలని, సైడ్ కాల్వల్లో పూడికలను ఎప్పటికప్పుడు తీసివేయాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. మంగళవారం ఆయన శాఖాధిపతులతో టెలిక ాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లా డుతూ శాఖలన్నీ సమన వ్వయంతో పనిచేయాలని ,పారిశుధ్య నిర్వహణలో ఎటు వంటి అలసత్వం వహించ రాదని, ప్రతి రోజు ప్రజల ఇంటి వద్ద త్రాగునీటి పరీక్షలను నిర్వహించాలని, ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్నా వెంటనే పరిష్కరించాలని,జరుగుతున్న అభివృద్ధిపనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూసుకోవాలన్నారు.



## కూటమి నేతల పై వైకాపా నేతల ఫిర్యాదు

**పెనమలూరు ఫిబ్రవరి3,ప్రభాతవార్త :** కూటమి నేతలు కల్తీనెయ్యి అంటూ వివాదాస్పద బ్యానర్లు ఏర్పాటుచేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమినేతలు నెయ్యి కల్తీ జరిగిందని దుష్ప్రచారం చేస్తున్నారని సిబిఐ జంతుక్రొవ్వు కల్తీ జరగలేదని నివేదిక ఇచ్చిందని వాస్తవాలు గ్రహించాలని



సిబిఐ రిపోర్టును కూడా తప్పుపడుతున్నారని నిజాలు తెలుసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో టిటిడి ఛైర్మన్‌గా ఉండి అన్నీ తెలిసిన మంత్రి కొలుసు పార్థసారథి నెయ్యి కల్తీ జరిగిందని మాట్లాడడం భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైకాపా నాయకులు కంకిపాడు జెడ్‌పిటిసి బాకీబాబు, కంకిపాడు మండల అధ్యక్షులు మాదు శ్రీహరిరాణి, సమచార విభాగం ప్రత్తివాడ రాఘవరావు,పిడికిటి రామకోటేశ్వరరావు, ఉయ్యూరు టౌన్ అధ్యక్షులు అబ్దుల్ కలాం, వేమూరి బాలకృష్ణ,మైనార్టీ నాయకులు మహ్మద్ సిద్ధిక్ భారీగా స్టేషన్ వద్దకు చేరుకొని జగన్‌కు అండగా ఉన్నామని తెలిపారు.

## టెక్నాలజీ లెవెల్ పోలీసింగ్‌లో ముందడుగు వేసాం : సిపి రాజశేఖరబాబు

**విజయవాడ కార్పొరేషన్, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** విజయవాడ అంటే నేడు గుర్తుకు వచ్చేది రౌడీయిజం కాదని, టెక్నాలజీ లెవెల్ పోలీసింగ్ అని దానిలో ముందడుగు వేసామని ఎన్ టీ ఆర్ జిల్లా సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. డ్రగ్స్‌పై దండయాత్ర ఉద్యమ సైకిల్ ర్యాలీ 8వ రోజు సైకిల్ యాత్రలో



భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏడిసిపి జి.రామకృష్ణ పర్యవేక్షణలో నార్త్ ఎసిపి డాక్టర్ స్రవంతి,సత్యన్నారాయణపురం సిఐ లక్ష్మీనారాయణల అధ్వర్యంలో ఘనంగా యాత్ర జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో 50 డ్రోన్ల పర్యవేక్షణ,సుమారు 12వేల కెమేరాలతో కమ్యూనిటీ ఏర్పాటు చేసుకొని విజయవాడ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్నామని, న్యాట్ గ్రేడ్ అనే ఒక డేటా బేస్‌ను ఉపయోగించుకొని దొంగలను పట్టుకోవడం జరుగుతోందన్నారు. విజయవాడ అంటే గర్వంగా చెప్పుకునే విధంగా పోలీసింగ్‌ను నడుపుతున్నామన్నారు. ఇదే సందర్భంలో డ్రగ్స్ మీద కూడా ఒక దండయాత్ర అనే కార్యక్రమం చేపట్టి మూల మూలల్లో నుండి తొలగించాలనే సదుద్దేశ్యంతో ఈ భారీ కార్యక్రమాన్ని నిర్వహిస్తునా ్నమన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధుల నుండి ప్రజల నుండి వెల్లువెత్తిన ప్రశంశలు లభిస్తున్నాయన్నారు. ఇది కేవలం కార్యక్రమం కాదని,దిశా నిర్థేశం ఉన్న ఉద్యమం అన్నారు. యువతను రక్షించాలంటే అవగాహననే ఆయుధంగా ఉపయోగించాలన్నారు. డ్రగ్స్ అనే ప్రమాదం ఎక్కడ మొదలవుతుందో అక్కడికి వెళ్ళి అప్రమత్తం చేశారు. మంగళవారం ఉదయం విన్నూత్నంగా డ్రగ్స్ వద్దు యోగా ముద్దు అనే నినాదంతో బ్రహ్మకుమారీస్ నుండి బి.కె.పద్మజ,బికె రాధల అధ్వర్యంలో 400 మందితో ప్రాణాయామం అనంతరం యోగా ట్రైనర్ నీహారిక చిన్న చిన్న ఆసనాలతో యోగాను నిర్వహించారు. అనంతరం ఈ ఉద్యమాన్ని వ్యూహాత్మకంగా ముందుకు తీసుకెళ్ళేందుకు సిపి రాజశేఖరబాబు,ఈగల్ ఐజి ఆకె రవికృష్ణ,సెంట్రల్ ఎంఎల్ఏ బోండా ఉమామహేశ్వ ారావు,అడ్మిన్ డిసిపి కెజివి సరిత,డాక్టర్ జి.సమరం ఇతర ఉన్నతాధికారులు హాజరై స్పష్టమైన దిశా నిర్థేశం ఇచ్చారు. మంగళవారం కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం,రెడ్ క్రాస్ సొసైటీ,ఇతర స్వచ్ఛంధ సంస్థలు,ఆటో యూనియన్‌లు,ట్రాన్స్ జాండర్‌లు,శారదా కళాశాల,విజయ నర్సింగ్ కళాశాల,రవీంద్రభారతి,ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు సుమారు 3వేల మంది పెద్ద సంఖ్యలో పాల్గొని బిఆర్‌టిఎస్ రోడ్డులో ర్యాలీని నిర్వహించారు.

## దాడి కేసులో నిందితునికి 15రోజులు రిమాండ్

**తిరువూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** తిరువూరు టౌన్ అంబేద్కర్ నగర్‌కి చెందిన చింతా మీనాక్షి ఫిర్యాదు మేరకు ఆమె కుమారుడైన అవినాష్ (మైనర్)కు చెందిన స్కూటర్‌ను అతని స్నేహితులైన ఏ కొండూరు మండలం, కంభంపాడు గ్రామానికి చెందిన బోధనపు జాన్ మరియు అతని మరో ఇద్దరు స్నేహితులు తాకట్టు పెట్టుకున్నారని అవినాష్



తన తల్లిదండ్రులకు చెప్పాడనే కారణంతో అతనిపై కక్ష పెట్టుకున్న నిందితులు, తేదీ జనవరి 27న అవినాష్‌ను బైక్‌పై ఎక్కించుకుని తీసుకెళ్లి దాడి చేసి గాయపరిచారని, 30న అందచేసిన ఫిర్యాదు ప్రకారం పోలీసు వారు కేసు నమోదు చేశారు. విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్, ఐపీఎస్ వి.రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు, బి. లక్ష్మీనారాయణ, ఐపీఎస్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, విజయవాడ రూరల్ సూచనలతో, వై. ప్రసాదరావు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మైలవరం పర్యవేక్షణలో, తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.గిరిబాబు నేతృత్వంలో ఎస్ఐ శాతకర్ణి ఈ ఘటనపై దర్యాప్తు చేసి సాక్ష్యాధారాలతో బోధనపు జాన్, మైనర్‌పై దాడి చేసి గాయపరిచినట్లు తేలగా మంగళవారం బోధనపు జాన్‌ను అరెస్ట్ చేసి న్యాయస్థానములో హాజరు పరచగా కోర్టువారు అతనికి 15 రోజుల న్యాయ రిమాండ్ విధించారు.

## మోంట్రా ఎలక్ట్రిక్ నుంచి మొట్టమొదటి పిఎం ఈడ్రైవ్ సర్టిఫైడ్ ఎలక్ట్రిక్ ట్రక్

**విజయవాడ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** మురుగప్ప గ్రూప్‌లో భాగమైన మోంట్రా ఎలక్ట్రిక్, భారత ప్రభుత్వ పిఎం ఈడ్రైవ్ పథకం కింద సర్టిఫికేషన్ పొందిన దేశంలోని మొట్టమొదటి హెవీడ్యూటీ ఎలక్ట్రిక్ ట్రక్ తయారీదారుగా నిలిచింది. ఈ విజయానికి గుర్తుగా, కంపెనీ దేశంలోని మొట్టమొదటి పిఎం ఈడ్రైవ్ సర్టిఫైడ్ ఎలక్ట్రిక్ హెవీ ట్రక్ రైనో 5538 ఈవీ ట్రాక్టర్ ట్రైలర్‌ను మాంట్రా ఎలక్ట్రిక్ (టిఐ క్లీన్ మొబిలిటీ) ఛైర్మన్ అరుణ్ మురుగప్పన్, ఎండి జలజ్ గుప్తా, అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ చీఫ్ ప్రొక్యూర్మెంట్ ఆఫీసర్ సత్య రాజకు అందించారు.

## ఉద్యోగుల బకాయిలపై ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌కు ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం వినతి పత్రం అందజేత

**అమరావతి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** ఈ నెల 14న ప్రారంభం కానున్న రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చట్టబద్ధంగా అందాల్సిన బకాయిలపై చర్చించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎన్.టి.ఆర్. జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరుతూ మేరకు జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరా రాజగోపాల్ (తాతయ్య)ను మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు ఇవ్వలేని పక్షంలో ప్రభుత్వం "బాకీకి భూమి" ప్రతిపాదనను అమలు చేయాలన్నారు. సి.పి.ఎస్. రద్దు చేసి ఓ.పి.ఎస్. పునరుద్ధరించాలన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జి.కిశోర్ కుమార్, ఇబ్రహీం, బ్రహ్మేశ్వరరావు, శోభన్‌బాబు, పి.వి.రామారావు, మహిళా విభాగం రాష్ట్ర కోశాధికారి కె.ఇందిరా దేవి, ఎన్.టి.ఆర్. జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వై.రేణుక, వైస్ ప్రెసిడెంట్ సి.హెచ్. సుధా శ్రీనివాస్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



## మార్చి 13 నుండి15 వరకు విజయవాడలో ఎంఎస్ఎంఈ ఐఎ ఎక్స్‌పో

**విజయవాడ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో మార్చి 13 నుంచి 15 వరకుఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మార్చి విజయవాడలోని ఎస్.ఎస్. కన్వెన్షన్‌లో భారీ ఎ.పి.ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో నిర్వహిస్తున్నామని సంస్థ గౌరవ అధ్యక్షులు బాయిన వెంకట్రావు తెలిపారు. సోమవారం ఆటోనగర్‌లో సంస్థ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతు చిన్న పరిశ్రమల నిర్వాహకులు తయారు చేసే ఉత్పత్తులకు మంచి మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం ఈఎక్స్ పో ఉద్దేశమని అన్నారు. ఈ ఎక్స్‌పోలో స్టాల్స్ నిర్వాహకులపై ఎటువంటి ఆర్థిక భారం పడకుండా ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ నుండి అద్దె, జిఎస్‌టి రీయింబర్స్‌మెంట్ ఇస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎపి ఎంఎస్ఎంఇ ఐఎ కోశాధికారి జె.వి.ఎస్.ఆర్.కె.ప్రసాద్,విజయవాడ ఇండస్ట్రియల్ ఎస్టేట్ అసోసియేషన్ కార్యదర్శి టి.వి.నాగేశ్వరరావు, జె.ఆర్.డి.టాటా ఐలా సర్వీస్ సొసైటి ఛైర్మన్ టి.వినోద్ బాబు,కార్యదర్శి టి.శ్రీనివాసరావు,జి.సాంబశివరావు, ఎ.నరసింహ రావు,ఎన్.వి.రవి కుమార్,వి. రమేష్ బాబు, ఐలాఎక్స్ ఛైర్మన్ దుర్గా ప్రసాద్ ఇతర పారిశ్రామిక వేతలు పాల్గొన్నారు.



## సిపిఎస్ రద్దు చేయాలి

**గంపలగూడెం, ఫిబ్రవరి 30, ప్రభాతవార్త:** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ పోస్ట్ కార్డుల ద్వారా సీఎం కార్యాలయానికి వినతి పత్రం పంపినట్లు యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి జి. కోటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు పర్యటించిన యుటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయులచేత పోస్ట్ కార్డులు రాయించినట్లు తెలిపారు. సిపిఎస్ రద్దు చేయాలని, ఉద్యోగులు, పెన్షనర్ల బకాయిల చెల్లింపునకు రూటు మ్యాప్ ప్రకటించాలని, 2.29 శాతం ఐ ఆర్ ను వెంటనే ప్రకటించాలని, పిఆర్సి కమిషన్ ఛైర్మన్ ను వెంటనే నియమించాలని తదితర డిమాండ్లతో కూడిన వెనతులను పోస్ట్ కార్డుల ద్వారా తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు.



# లేబర్ కోడ్స్ రద్దుకు డిమాండ్

**కొల్లిపర,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** కార్మికుల హక్కులను లేబర్‌కోడ్స్ హరించివేయడం దురదృష్టకరమని సిఐటియు జిల్లా నాయకుడు ములకా శివసాంబిరెడ్డి అన్నారు.ఈ నెల 12వ




తేదీ జరిగే దేశవ్యాపిత సమ్మె నోటీస్‌ను మంగళవారం మున్నంగి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గంట నేహాకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్‌కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కొల్లిపర మండలంలోని ఆశ కార్యకర్తలు సమ్మెలో పాల్గొంటారని చెప్పారు.బ్రిటీష్ కాలం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కి కార్పొరేట్లకు అనకూలంగా లేబర్ కోడ్లు తీసుకురావడం శోచనీయమన్నారు.ప్రభుత్వం తీసుకున్న విధానం వలన కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకునేందుకు సమ్మె చేసుకునేందుకు అధికారం లేకుండా పోయిందన్నారు.ఆ హక్కును హరించివేశారన్నారు.కార్మికుల పని గంటలను 8 గంటల నుంచి 12 గంటలకు మార్చటం విచారకరమన్నారు.గత సంవత్సరం నవంబరు 21వ తేదీ నుంచి లేబర్ కోడ్లు అమలులోకి వచ్చాయని శివసాంబిరెడ్డి చెప్పారు.29 కార్మిక చట్టాలు రద్దయ్యాయన్నారు.దేశంలోని కేరళ రాష్ట్రం మాత్రమే లేబర్ కోడ్లు అమలును నిరాకరించడం జరిగిందని మిగిలిన రాష్ట్రాలు నిరాకరించకపోవడం బాధాకరమన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార,ప్రతిపక్ష పార్టీలు లేబర్ కోడ్లను సమర్థిస్తూ ఓటు వేయడం అన్యాయమని శివసాంబిరెడ్డి తెలిపారు.ఫిబ్రవరి 12వ తేదీ కొల్లిపరలోని అంబేద్కర్ విగ్రహం నుండి నిర్వహించే ప్రదర్శనలలో కార్మికులు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# ఆక్రమణల తొలగింపుకు పోలీసుల ఆదేశం

**కొల్లిపర, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్లిపర ప్రధాన రహదారి,డ్రెయినేజీ ఆక్రమణలకు పాల్పడినవారు వెంటనే ఆక్రమణలను తొలగించాలని కొల్లిపర ఎస్ఐ ఎన్.సి.ప్రసాద్ ఆదేశాలు జారీచేశారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ వ్యాపారులు ఆక్రమణలకు పాల్పడిన కారణంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందన్నారు.ప్రధాన రహదారికి ఇరువైపులా దుకాణదారుల వలన ట్రాఫిక్‌కు అంతరాయంతో



పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రసాద్ పేర్కొన్నారు.ఆక్రమణల తొలగింపు వ్యవహారంలో పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. రెండు రోజుల వ్యవధిలో ఆక్రమణలను తొలగించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఎన్.సి.ప్రసాద్ హెచ్చరించారు.

# రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత యోగ శిక్షణా తరగతులు

**తెనాలి టౌన్ ఫిబ్రవరి3(ప్రభాతవార్త):** రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో యోగా గురువు మేడూరి ఉదయ్ భాస్కర్ పర్యవేక్షణలో ఉచిత యోగ శిక్షణా తరగతులు ఫిబ్రవరి 12



నుండి తెనాలి ఆర్టీసి బస్టాండ్ అవుట్ గేట్ ఎదురుగా గల ఈ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేయటం జరిగిందని,రోటరీక్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ తెలిపారు.ఈ యోగా శిక్షణ తరగతులకు తెనాలి పరిసర ప్రాంత ప్రజలు వచ్చి యోగా శిక్షణ పొంది యోగాతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాల్సిందిగా కోరుతున్నామని,ఈ యోగా క్లాసులు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు నిర్వహించబడునని,కావున ఈ సదవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాల్సి ందిగా కోరుకుంటున్నామన్నారు. మరిన్ని వివరములు కొరకు యోగా గురువు మేడూరు ఉదయభాస్కర్ ఫోన్ నెంబర్ 9441410207 కు సంప్రదించాల న్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష కార్యదర్శులు నల్లూరి వెంకటేశ్వరరావు, గుమ్మడి వెంకటనారాయణ,యోగా గురువు మేడూరి ఉదయభాస్కర్,అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్,కార్యదర్శి ఎలెక్ట్ మల్లాది అర్జున్,తిరుమలశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఈద్గా ప్రాంగణంలో పారిశుధ్య పనులు

**తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 3(ప్రభాతవార్త):** మంగళవారం షబ్ఎబరాత్ (పెద్దల పండగ) సందర్భంగా, స్థానిక చెంచుపేటలోని ఈద్గా ప్రాంగణాన్ని తెనాలి నియోజకవర్గ శాసన సభ్యులు,రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాలతో, ముస్లిం సోదరులు షబ్ఎ బరాత్ ప్రత్యేక ప్రార్థనలు చేసుకునేలా చెంచుపేటలోని ఈద్గా ప్రాంగణాన్ని మునిసిపల్ సిబ్బందితో పారిశుధ్య పనులను చేపిస్తున్న రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ జాకీర్ హుస్సేన్ మరియు కూటమి ప్రభుత్వ నాయకులు.



# గుండాలు, అల్లరి మూకలపై వైకాపా సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి పోలీసులకు ఫిర్యాదు

**మంగళగిరి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** గత రెండు రోజులుగా వైసీపీ నాయకులపై దాడులకు పాల్పడుతున్న గుండాలు, అల్లరి మూకలను కఠినంగా శిక్షించాలని మంగళగిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎస్సై రవీంద్ర నాయక్ కు ఫిర్యాదు చేశారుఈ సందర్భంగా ఇంచార్జ్ వేమారెడ్డి మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు మీద, వారి ఇంటి మీద వారి కార్యాలయపై టిడిపి గుండాలు, అల్లరి మూకలు దాడి చేసి విధ్వంసం సృష్టించారన్నారు.రాష్ట్రం అంతటా కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుంచి ఇదే తరహా రౌడీయిజం, కక్షపూరిత రాజకీయమే చేస్తున్నారని విమర్శించారు. తిరుపతి లడ్డు విష ప్రచారంపై సిబిఐ, సిట్ నివేదికలో ఎటువంటి కొవ్వు కలవలేదని చెప్పిందని, అయినా ఈ కూటమి ప్రభుత్వం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పైన మా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పైన ఇంకా విష ప్రచారం చేయాలని బ్యానర్లు వేసి ప్రజలను మోసం చేసి మత విద్వేషాలను రెచ్చగొట్టే కార్యక్రమం చేపట్టడం దారుణమన్నారు. జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు మీడియా సమావేశంలో ఏదో ఆవేశంలో మాట్లాడిన మాట తప్ప ఉద్దేశపూర్వకంగా మాట్లాడింది కాదు అని



స్పష్టం చేశారు.లాండ్ ఆర్డర్ ని కాపాడాల్సిన పోలీసులు కూడా ప్రేక్షక పాత్ర వహించి చూడడం గమనార్హం. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి మీద విష ప్రచారాలు చేసి రాజకీయం చేయొద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్ర ముక్కు వేణుగోపాలస్వామి రెడ్డి, మంగళగిరి మండల అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ, తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా నాగయ్య, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మేకా అంజిరెడ్డి, మంగళగిరి పట్టణ మహిళా అధ్యక్షురాలు సంకే సునీత, గుంటూరు జిల్లా ఆక్టివిటీ కార్యదర్శి మల్లవరపు సుధారాణి, మంగళగిరి మండల ప్రధాన కార్యదర్శి ఆర్దల చిన్నారి యాదవ్, మంగళగిరి పట్టణ యువజన విభాగ అధ్యక్షులు మాదాల గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అన్నపర్రు,కొప్పర్రులో పొలం పిలుస్తుంది

**పెదనందిపాడు ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త)** రైతులందరూ ఈ క్రాప్ బుకింగ్ 100 పూర్తి చేసుకోవాలని గుంటూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్. మోహన్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని అన్నపర్రు కొప్పరు గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి ఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పొలం పిలుస్తుంది కార్యక్రమాల్లో వారు పాల్గొని రైతులు ఈ క్రాప్ బుకింగ్ కచ్చితంగా 100 మేరా చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా రైతుల తమ ఫోన్ లోనే పంట నమోదు చేసుకునేటువంటి సదుపాయం ఉందని తిశితి!లీళీ 2.0 యాప్‌లో డౌన్లోడ్ చేసుకొని, ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు. అనంతరం కొప్పరు లో సాగులో ఉన్న శనగ పంటను పరిశీలించి, వేరు కుళ్ళు తెగులు ఎండు తెగులు ప్రధాన సమస్యలు ఉన్నాయని కనుక రైతులు 1కేజీ ట్రైకోడెర్మా విరిడి ని 100 కేజీ ల మాగిన పశువులు ఎరువులో కలిపి 21 రోజుల వరకు తేమవుండేటట్లు చూసుకొని 5 కేజీల వేపపిండిని కలిపి ఆఖరి దుక్కిలో వేసుకోవాలన్నారు. అదే విధంగా విత్తనం వేసేటప్పుడు ఒక కేజీకి 10 గ్రాములు విరిడి ని విత్తన శుద్ధి చేసుకున్నట్లయితే పై తెలిపిన వేరు కుళ్ళు ఎండు తెగులు నివారించుకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమాలలో ఎఇఓ ప్రవీణ్ వీహెచ్ఏ గోపీనాథ్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.




# చేతివృత్తిదారులకు వెల్డింగ్ మిషన్లు అందజేత

**మంగళగిరి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి మండలం కాజ గ్రామంలో ఇద్దరు లబ్ధిదారులకు స్థానిక టిడిపి నాయకులు వెల్డింగ్ మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఇద్దరూ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు మాట్లాడుతూ



నియోజకవర్గంలో పేద, బడుగు బలహీన వర్గాల వారికి మంత్రి నారా లోకేష్ వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా సహాయ సహకారాలు చేస్తూ అండగా ఉంటున్నారని అన్నారు. ఎన్నడూ లేని విధంగా మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గాదె పిచ్చి రెడ్డి, గుంటూరు ఛానల్ 2 చైర్మన్ మాణిక్యాల రవి, మండల కార్యదర్శి చింకా కోటేశ్వరరావు రావు, కాజ గ్రామ ఉపాధ్యక్షులు పోతురాజు శ్రీనివాసరావు, మాణిక్యాల గోపి, పల్లబోతుల సాయి కృష్ణ, బొప్ప వాసవి లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాలిక మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలి

**గుంటూరు విద్య ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** వెస్ట్ మారేడిపల్లి ప్రభుత్వ బాలికల కళాశాల దళిత విద్యార్థిని జి. వర్షిణి మృతి కి బాధ్యులు ఐన ఆ కళాశాల లెక్చరర్స్ మధుర. శ్రీ లక్ష్మి. ప్రిన్సిపాల్ డి. నాగరమణి లను అరెస్ట్ చేయాలనీ ఆల్ ఇండియా ఎస్సి. ఎస్టీ అడ్వకేట్స్ ఫోరం తెలంగాణ అధ్యక్షురాలు ఎమ్. దశకుమారి ప్రభుత్వం ను డిమాండ్ చేసారు. ఫోరం కార్యాలయం లో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వర్షిణి పట్ల కుల వివక్షతో జరిగిన వేధింపులు వల్లే వర్షిణి తీవ్ర మనో వేదనతో మృతి చెందిందని తెలిపారు. మృతి చెంది రెండు వారాలు పూర్తిఅ వుతున్నా.. బాధ్యులను ఇంతవరకూ ఎందుకు అరెస్ట్ చేయలేదని.. ఇంటర్మీడియట్ కమీషనర్. కార్యదర్శి. ఆర్జేడీ అధికారులు పట్టించికోకపోవడం అత్యంత దారుణం ఇది కుల వివక్షత అన్నారు. డి ఐ ఈ ఓ వడ్డెన్న వర్షిణి మృతి కి బాధ్యులు తో కుమ్మక్కు తో అవడం ద్వారా అన్యాయం జరుగుతుంద న్నారు.నగర పోలీస్ కమీషనర్. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని డిమాండ్ చేసారు. ఇలాంటి ఘటనలలో బాధ్యులు కు సరైన శిక్షలు వేయకపోవడం తోనే... రాష్ట్రంలో దళితుల పైన దాడులు. కుల వేధింపులు అధిక మరణాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు.బాధ్యులు పైన తక్షణమే చట్టం ప్రకారం చర్యలు తీసికోకపోతే ప్రజా ఆందోళన చెప్పడతామని ప్రకటించారు. మృతురాలి తల్లిదండ్రులు కు కోటి రూ.. ఎక్సగ్రెస్సియా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లో అడ్వకేట్స్ ఫోరం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రాజలింగం. వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్. రాయప్ప. రాష్ట్ర చీఫ్ అడ్వైసర్ డాక్టర్: వీ. ఎల్. రాజు హై కోర్టు అడ్వకేట్ స్ స్రామాట్ నరేంద్ర. పిమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలి

**గుంటూరు విద్య ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉన్న మున్సిపల్/కార్పొరేషన్ ఉపాధ్యాయులకు పిఎఫ్



సౌకర్యం కల్పించాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనిగల హైమారావు పాఠశాల విద్యా కమిషనర్ కె .విజయరామరాజు కు వినతిపత్రం సమర్పించారు. 2022లో మున్సిపల్ ఉపాధ్యాయులను విద్యాశాఖ పరిధిలోకి తీసుకువచ్చారని అప్పటినుండి ఈ ఉపాధ్యాయులకు జీతం నుండి పిఎఫ్ తగ్గింపు జరగడం లేదని ఇది ప్రభుత్వ సర్వీస్ నిబంధన విరుద్ధమని ఒక ఉద్యోగి తప్పకుండా పిఎఫ్ సౌకర్యం లేదా సిపిఎస్ సౌకర్యం ఉండాలని కానీ ఇలా జరగడం లేదని కమిషనర్ దృష్టికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. రాష్ట్రంలో 400 మంది పీఈటీలకు బీపీఈడి కోర్స్ చేయడానికి వేసవి సెలవు లలో బ్రిడ్జి కోర్స్ లేదా క్రాష్ కోర్స్ చేయడానికి అనుమతి ఇవ్వాలని, అర్హత గల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ తెలుగు మరియు హిందీ పదోన్నతులు పదోన్నతులు కల్పించాలని, ఎంఈఓ లకు బదిలీలు చేపట్టాలని ఇంకో ఉపాధ్యాయ సమస్యలు అనేక ప్రాతినిధ్యం చేయడం జరిగింది. కమిషనర్ కు ప్రాతినిధ్యం చేసిన వారిలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు జె .శ్రీనివాసరావు వి .జయప్రకాష్ నాయుడు, టి. వెంకటరమణ, కె.సత్యనారాయణ రాజులు పాల్గొన్నారు.

# నేడు అవగాహనలో కేంద్ర బడ్జెట్‌పై విశ్లేషణ

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 30సంవత్సరాలుగా క్రమం తప్పకుండా కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన రెండు, మూడురోజుల్లో నిర్వహిస్తున్న కేంద్ర బడ్జెట్ విశ్లేషణ కార్యక్రమాల్లో భాగంగా ఫిబ్రవరి 4వ తేది సాయంత్రం 6గంటలకు సంస్థ కార్యాలయంలో విశ్లేషణ సభ జరుగుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.మాజీ ఎమ్మెల్సీ,ప్రముఖ విశ్లేషకులు కె.ఎస్.లక్ష్మణ రావు,హిందూ కళాశాల విశ్రాంత అర్ధశాస్త్ర శాఖాధిపతి పి.వేణుగోపాల్,ఆడిటర్ కె.శివశంకరరెడ్డిలు ఈ కార్యక్రమంలో పాల్గొని బడ్జెట్‌ని విశ్లేషిస్తారు.సభకు విశ్రాంత అర్ధశాస్త్ర శాఖోపన్యాసకులు సి.సుబ్బారెడ్డి అధ్యక్షత వహిస్తారన్నారు.ఈ విశ్లేషణ కార్యక్రమానికి ఆసక్తిగల వారు హాజరు కావలసిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# మంత్రి నారా లోకేష్ సహకారంతో బడ్డీకొట్టులు,టిఫిన్, తోపుడు బళ్లు, ట్రై సైకిల్ అందజేత

**మంగళగిరి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** మంగళగిరి నియోజకవర్గంలో చిరు వ్యాపారుల ఆర్థికాభివృద్ధికి మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారు. మంగళవారం మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి పట్టణంలోని



పలువురికి బడ్డీకొట్టులు, టిఫిన్, తోపుడు బళ్ళు, ట్రై సైకిల్ ను స్థానిక నాయకులు అందజేశారు. మంగళగిరి పట్టణంలోని 3వ వార్డుకు చెందిన గెడ్డం అంజమ్మ, 29వ వార్డుకు చెందిన తోట దుర్గ, 25వ వార్డుకు చెందిన ఊట్ల కుమారి, 26వ వార్డుకు చెందిన షేక్ కరీమున్ లకు టిఫిన్ బళ్లు అందజేశారు. 28వ వార్డుకు చెందిన మునిగెటి లక్ష్మి, టిడ్కోకు చెందిన టంగుటూరు సరితకు బడ్డీ కొట్లు, 20వ వార్డుకు చెందిన పల్లారపు రమణకు తోపుడు బండి, 21వ వార్డుకు చెందిన మునగాల నాగమల్లేశ్వరరావుకు ట్రై సైకిల్ అందజేశారు. తమ కుటుంబ జీవనోపాధికి అవసరమైన బడ్డీకొట్టులు, టిఫిన్, తోపుడు బళ్లు, ఇస్త్రీ బళ్ల అందజేయాలని మంత్రి నారా లోకేష్‌ని కోరగా వెంటనే స్పందించిన ఆయన వెంటనే బళ్ల తయారు చేయించి నాయకుల చేతుల మీదుగా అందజేయించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎల్లప్పుడూ చేయూత అందిస్తూనే ఉంటున్నారని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ అందజేస్తున్న సంక్షేమ పథకాలు ఎందరో కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, 3వ వార్డు అధ్యక్షులు యుద్ధం అప్పారావు, 25వ వార్డు అధ్యక్షులు బిట్రా కోటేశ్వరరావు, 28వ వార్డు అధ్యక్షులు తురకా వీరశేఖర్ బాబు, 26వ వార్డు అధ్యక్షులు గంజి లక్ష్మయ్య, బట్టు చిదానంద శాస్త్రీ, పోతల సింహాచలం, తోట కరుణకుమార్, కట్టె పోగు ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను ప్రజలందరూ వ్యతిరేకించాలి : సిపిఎం పిలుపు

**పెదనందిపాడు ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పెట్టుబడుదారులకు, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగానూ రైతులు, కార్మికులు, సగటు ప్రజలకు వ్యతిరేకంగాను ఉందని, ఈ బడ్జెట్ కు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు పిలుపునిచ్చారు. మంగళవారం తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశం కొత్త వెంకట శివరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో గ్రామీణ అభివృద్ధికి, వ్యవసాయ రంగానికి, దళిత, గిరిజనుల అభివృద్ధి కి నిధుల కేటాయింపులు తగ్గించారని చెప్పారు. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం లక్షల ఎకరాల సాగు భూములను కట్టబెట్టే చర్యలకు బడ్జెట్లో శ్రీకారం చుట్టారని చెప్పారు. జాతీయ గ్రామీణ ఉపాధి కి నిధులు తగ్గించారని, మరోవైపు 125 రోజులు పని దినాలు చూపుతామని ప్రకటించారని, బడ్జెట్లో నిధులు కేటాయించకుండా అది ఎలా సాధ్యం అవుతుంది అని ప్రశ్నించారు. రాజధాని నిర్మాణానికి కేంద్రం కేవలం 1,500 కోట్లు కేటాయించారని, విభజన చట్టం లో వాగ్దానం చేసినట్లుగా, రాష్ట్ర అభివృద్ధికి నిధులు కేటాయించలేదని, రాజధానికి చట్టబద్ధత కల్పించే చర్యలు చేపట్టలేదని చెప్పారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ సంస్థల నిర్మాణానికి నిధులు



కేటాయించ లేదన్నారు. మొత్తంగా పరిశీలిస్తే ఈ బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగానూ పేదలకు వ్యతిరేకంగానూ ఉందన్నారు. కాబట్టి దీనిని ప్రజలందరూ వ్యతిరేకించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పెదనందిపాడు మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, సభ్యులు జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, నల్లమోతు రాజేంద్ర, మర్రి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఏపి స్పేస్ టెక్ సమ్మిట్‌లో కిట్స్ విద్యార్థుల ప్రతిభ

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా, పొన్నూరు నియోజకవర్గం, చేబ్రోలు మండలంలోని వడ్లమూడి గ్రామ



పరిధిలో ఉన్న విజ్ఞాన్ యూనివర్సిటీలో జరిగిన ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ సమ్మిట్ కాంపిటీషన్లో మా కళాశాల విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ చూపి ఆరోవ స్థానంలో నిలిచారని కళాశాల చైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ..మా కళాశాలలో ఈసీఈ విభాగం రెండవ సంవత్సరం చదువుతున్న యం.యామిని, యం.విజేత, పి.టీనాలక్ష్మీ ప్రసన్న, డా.అన్నవరపు అంబికా పర్యవేక్షణలో జాతీయస్థాయిలో జరిగిన ఏపి స్పేస్ టెక్ సమ్మిట్ కాంపిటిషన్‌లో కన్సలేషన్ విభాగంలో బహుమతి సాధించారని చెప్పారు. గత మూడు రోజులు పాటు విజ్ఞాన్ యూనివర్సిటీలో జరిగిన ఈ పోటీల్లో వివిధ ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన 300 జట్లకు పైగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారని వివరించారు. ఈ కాంపిటేషన్లో తమ కళాశాల విద్యార్థులకు 6వ బహుమతి రావడం తమకెంతో గర్వంగా ఉందని హర్షం వ్యక్తంచేశారు. భవిష్యత్తులో తమ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు మరెన్నో విజయాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఇప్పటికే మా కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో జరిగే కాంపిటేటివ్ పోటీలలో పాల్గొని విజేతలుగా నిలుస్తున్నారని గుర్తు చేశారు. అలాంటి విద్యార్థులను నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. బహుమతి సాధించిన విద్యార్థులను కళాశాల కార్యదర్శి కోయి శేఖర్, కళాశాల ప్రిన్సిపల్ డా.పి.బాబు, కళాశాల డైరెక్టర్ డా.కె.హరిబాబు, ఈసీఈ హెచ్ఓడి డా.ఎన్.ఆదినారాయణ, గైడ్ డా.అంబికా అన్నవరపు మరియు అధ్యాపకులు అభినందించారు.

# పిడిఎస్ బియ్యం విక్రయాలు జరిపితే నేరం

గుంటూరు, ఫిబ్రవరి 3 : జిల్లాలో రేషన్ దుకాణాలలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా పౌర సరఫరాల అధికారి, వారి సిబ్బందితో కలసి విస్తృతంగా తనిఖిలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఫిబ్రవరి నెలలో రేషన్ పంపిణి జరుగుతున్న పలు చౌక ధరల దుకాణాలలో పౌర సరఫరాల సిబ్బంది ఆకస్మికగా తనఖిలను నిర్వహించి వాటిలో వ్యత్యాసాలు గుర్తించిన రేషన్ దుకాణాల డీలర్లపై 6ఎ, క్రిమినల్ కేసులను నమోదు చేయడం జరిగిందని వివరించారు.



గుంటూరు నగరంలో రేషన్ షాప్ నెంబర్ 0781095, 0781106, 0781141 లో తనిఖీలను నిర్వహించగా ఆ దుకాణాల్లో బియ్యం తక్కవగా ఉండటాన్ని గుర్తించడం జరిగిందని తెలిపారు. రేషన్ షాపుల నెంబర్లు 0781003, 0781018, 0781015 లో తనిఖీలను నిర్వహించగా వాటిలో బియ్యం ఎక్కువగా ఉండటాన్ని గుర్తించడం జరిగిందని చెప్పారు. తాడేపల్లి మండల పరిధిలో రేషన్ షాప్ నెంబర్ 0793014 లో తనిఖిలను నిర్వహించగా అచ్చట కూడా బియ్యం తక్కవగా ఉండటాన్ని గుర్తించి డీలర్లపై కేసులను నమోదు చేయడం జరిగిందని చెప్పారు.ప్రభుత్వం ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి ఒక కేజీ బియ్యమును 40/ రూపాయలు వెచ్చించి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న బలవర్ధకమైన బియ్యాన్ని తమ అవసరాలకే వినియోగించుకోవాలని కార్డుదారులకు విజ్ఞప్తి చేశారు. విటమిన్ బి 12, ఐరన్, ఫోలిక్ యాసిడ్ వంటి బలవర్ధకమైన పోషకములతో కూడినవన్నారు. ఎవ్వరికీ విక్రయించరాదని అన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థకు చెందిన సరుకులు అమ్మినా, కొనినా తీవ్ర నేరంగా పరిగణించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అటువంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# శ్రవణానందంగా శ్రీసాయి సంగీత కళా నిలయం 17వ వార్షికోత్సవం

గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై శ్రీసాయి సంగీత కళానిలయం వ్యవస్థాపక అధ్యక్షులు తిన్నలూరి శ్రీహరిబాబు ఆధ్వర్యంలో మంగళవారం సంస్థ 17వ వార్షికోత్సవం శ్రవణానందంగా,దృశ్యానందంగా జరిగింది.సుమారు 52మంది చిన్నారులు తీయగా అన్నమయ్య కీర్తనలను గానం చేశారు.అనంతరం సీనియర్స్,కీబోర్డు కళాకారులు భక్తిగీతాలను ఆలాపించారు.ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమాన్ని ఆలయ పాలకమండలి, అతిధులు జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. ముఖ్యఅతిధులుగా వివా ది స్కూల్ డైరెక్టర్ కోయ శ్రీనివాసరావు,హెల్త్ హాస్పటల్ డాక్టర్ దుంప రవీంద్రరెడ్డి,టుబాకో బోర్డు మెంబర్,కొప్పురావూరి అగ్రో ప్రొడక్ట్ ఫౌండర్ కె.రమేష్ తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఏఐఆర్ బి హైగ్రేడ్,టిటిడి ఆర్టిస్ట్ బి.భువనేశ్వరీకి సంగీత సుధామయి బిరుదు ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు.అతిధులు



మాట్లాడుతూ చిన్నారుల్లో మన సంస్కృతి,సాంప్రదాయాలను ప్రోత్సహిస్తున్న తిన్నలూరి శ్రీహరిబాబును ప్రశంసించారు.కార్యక్రమానికి వ్యాఖ్యతగా నృత్య కళాభారతి అధ్యక్షులు నాట్యాచార్యులు ఎన్.బాలు వ్యవహరించారు.గానం చేసిన కళాకారులకు తబలపై కె.విజయ్ పాల్,డోలక్ పై ఎస్.వెంకట్,ప్యాడ్స్‌పై టి.ఈశ్వర్ చక్కటి వాయిద్య సహకారం అందించారు.ప్రత్యేక కార్యక్రమంగా చిన్నారులు చేసిన కోలాట నృత్యం దృశ్యానందాన్ని కలిగించింది.

# ఘనంగా ముగిసిన గుంటూరు టి10 క్రికెట్ లీగ్ పోటీలు

**గుంటూరు విద్య ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** రిపబ్లిక్ డే సందర్భంగా రాష్ట్ర పవనిజం అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 3 రోజులుగ జేకేసీ గ్రౌండ్‌లో టి10 క్రికెట్ లీగ్ పోటీలు మంగళవారం ఘనంగా ముగిసాయి. , ఫైనల్ పోరు రసవత్తరంగా,ఉత్కంఠ భరితంగా సాగింది,ఛాంపియన్స్ గ నవాబ్ 11 జట్టు విజయం సాధించింది. రన్నర్స్ గ గుంటూరు మిర్చి జట్టు గెలుపొందారు. విజేతలకు మాజీ ఎం ఎల్ సి రాయపాటి శ్రీనివాస్,మాజీ మంత్రి డొక్కా మాణిక్యరావు,డా,నిమ్మల శేషయ్య లు బహుమతులు అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు దాతల ద్వారా ప్రత్యక బహుమతులు అందించారు.ఈ సందర్భంగా డొక్కా మాట్లాడుతూ యువత క్రీడలపట్ల మక్కువ పెంచుకోవాలని కోరారు,నిత్యజీవనంలో వ్యాయామము తప్పనిసరి అన్నారు .రాయపాటి మాట్లాడుతూ క్రీడలతోనే సమాజంలో ప్రత్యక గుర్తింపు వస్తుందని,కావున ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహించాలని కోరారు,డా,శేషయ్య మాట్లాడుతూ యువతను ప్రోత్సహించేందుకే క్రీడాపోటీలను నిర్వహించడం పవనిజం అసోసియోషన్ చేస్తున్న కృషిని అభినందించారు,క్రీడాకారులకు భోజనవసతి కల్పించడం విశేషం,మొత్తం 24 జట్లు ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేశారని,అలాగే పోటీలకు సహకరించిన దాతలను అధ్యక్షులు కొణిదె గోపీకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించార . కార్యక్రమంలో దుర్గాప్రసాద్,కిషోర్, వినోద్, అంజి,భరత్, యశ్వంత్ తదితరులు పోటీలను పర్యవేక్షించారు.



